# Inauguration of Faculty Development Programme On Rural Immersion and Community Engagement

తేది:03.09.2019

ద్రావిడ విశ్వవిద్యాలయంలో 'గ్రామంతో మమేకం' కార్యక్రమంలో భాగంగా మహాత్మాగాంధి గ్రామీణ విద్యా జాతీయ సంస్థ సహకారంతో మంగళవారం ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వర్శిటీ ఎమెనో భవనంలో నిర్వహించిన ప్రారంభ సభలో విద్యా విభాగ అధ్యాపకురాలు డా.యశోద నిర్వహించిన కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. పెంచలయ్య ప్రసంగిస్తూ... గాంధీ మహాత్ముడు, స్వామి వివేకానంద తదితరులు నాడు సూచించిన సంస్కరణలు ప్రతిరూపమే ఈ 'గ్రామంతో మమేకం' కార్యక్రమం అని తెలియజేశారు. సంఘసంస్కర్తలే ప్రత్యక్ష దేవుళ్ళని వారు తెలిపారు. దారిద్ర్యంతో బాధపడుతున్న వారిలో భగవంతుని దర్శించి, వారిని సేవించాలని, అదే నిజమైన సంఘసంస్కరణ అనీ తెలియజేశారు. దీనికొరకు నైతిక విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలనీ, విద్యార్థులను గ్రామంతో మమేకపరచాలనీ తెలియపరిచారు.

విద్యా విభాగ పీఠాధిపతి ఆచార్య సత్యవాణి మాట్లాడుతూ... ఇంతకుమునుపు 'కుప్పం ప్రాంతం అభివృద్ధి' అన్న అంశంపై ఒక సదస్సు నిర్వహించారనీ, ఈ సదస్సులో ప్రాంతీయ వైద్యులు, ఎన్‌జీవోలు మరియు అధికారులు పాల్గొన్నారని తెలిపారు.

విద్యా విభాగాధిపతి డా.విజయవర్ధిని మాట్లాడుతూ... దేశంలో గ్రామీణ ప్రాంతంలో 70 శాతం ప్రజలున్నారని, దేశాభివృద్ధికి ప్రభుత్వ పథకాల గూర్చిన అవగాహన గ్రామీణ ప్రజల్లో కలిగించాలనీ, వారికి చైతన్యవంతుల్ని చేయాలనీ, ప్రతి యువత దేశం కోసం తన వంతు బాధ్యత గూర్చి యోచించాలన్నారు. అందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపకరిస్తుందని పేర్కొన్నారు.

కార్యక్రమ కన్వీనర్ డా.యశోధ మాట్లాడుతూ... న్యూ ఎడ్యుకేషన్ పాలసీ, కమ్యునిటీ ఎంగేజ్‌మెంట్ అండ్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అన్న అంశాన్ని ఉన్నత విద్యా స్థాయిలో ఒక ప్రధానమైన అంశంగా ఏర్పాటు చేస్తున్నారని, ఈ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని, అధ్యాపకులు తగిన విధానాలను అనుసరించి విదా&ర్థులలో గ్రామీణ అంశాలపై అవగాహన కల్గించేందుకు ఉపకరిస్తుందని పేర్కొన్నారు.

ఎమ్‌జిఎన్‌సిఆర్‌ఇ ఫ్యాకల్టీ శ్రీసాయి కిరణ్ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాలు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నాయని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు మెర్సీజ్యోతి, సరస్వతి, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.


Five - Day Faculty Development Program
on
Rural Immersion & Community Engagement
by
Dravidian University, Kuppam
In Collaboration with
Pandit Madan Mohan Malaviya National Mission on Teachers and Teaching
Mahatma Gandhi National council of Rural Education, Hyderabad
(Formerly National Council of Rural Institutes)
Department of Higher Education
Ministry of Human Resource Development, Government of India, Hyderabad
Dates : 3rd - 7th September, 2019
Venue : Emenea


Five - Day Faculty Development Program
on
Rural Immersion & Community Engagement
by
Dravidian University, Kuppam
In Collaboration with
Pandit Madan Mohan Malaviya National Mission on Teachers and Teaching
Mahatma Gandhi National council of Rural Education, Hyderabad
(Formerly National Council of Rural Institutes)
Venue : Emeneau House